జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 5 | మే | 2025 ◆ పేజీలు : 4



# నేడు ఐటిడిఏ లో గిరిజన దర్బార్



**భద్రాచలం టౌన్, మే 4 ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని, గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అంద జేయాలని, ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



## మామిడి పండు చూడు...
# మేడిపండు చందం..!

- తీయదనం మాటున గరళం?
- మామిడిని మగ్గించేందుకు రసాయనాలు?
- చిరు వ్యాపారుల నుంచి హోల్ సేల్ వ్యాపారుల వరకు!
- యథేచ్ఛగా అమ్మకాలు
- క్షేత్రస్థాయిలో కానరాని అధికారుల నిఘా!

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

మామిడి పండ్లు మధుర ఫలాలు... వాటిని తినేందుకు చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ అమితంగా ఇష్టపడతారు. అయితే మార్కెట్ లో లభించే మామిడి పండ్ల మాటున విషం దాగుండనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాంప్రదాయ బద్ధంగా బట్టిలో కాకుండా కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్, ఇథనాల్ అనే రసాయనాలతో మగ్గిస్తున్నారు. ఫలితంగా వాటి సహజ రుచిని కోల్పోవడంతో పాటు అనారోగ్యాలకు కారణమవుతున్నారనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది.

2 లో..

- జిల్లా కేంద్రంలో మరో ప్రమాదం..?
- 5 అంతస్తుల బిల్డింగ్ కుప్పకూలే సంకేతాలు
- నిర్మాణ దశలోనే సెల్లార్ లో ఊట
- బఫర్ జోన్ లో నిర్మాణం వల్లనే ఈ దుస్థితి
- విద్యానగర్ కేంద్రంగా ప్రమాదం పొంచిఉంది



# ముప్పు తప్పదా..?

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

భద్రాచలంలో జరిగిన సంఘటన లాంటి ప్రమాదకరమైన ముప్పు మరొకటి జిల్లా కేంద్రంలో జరిగే సంకేతాలు కనబ డుతున్నాయి. అనుమతి లేని కట్టడాలు , వాటి పర్యవేక్షణ పై అధికారులు లోపం, నాణ్యత ప్రమాణాలు కరువవడంతో అక్కడ ఆరంతస్తుల మేడ కూలి ఇద్దరు మృత్యువాత పడ్డారు. అదే తరహాలో మరో ప్రమాదం చుంచుపల్లి కేంద్రంగా జరిగే సూచనలు ఉన్నాయి. భూ పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడ మరో 5 అంతస్థుల బిల్డింగ్ పేక మెడల్లా కూలేల ఉంది.

2 లో..



## క్రికెట్ క్రీడాకారులకు కిట్టు, దుస్తుల పంపిణీ

- యువతను క్రీడలను ప్రోత్సహించడం బీఆర్ఎస్ ముఖ్య లక్ష్యం :పినపాక నియోజకవర్గం కార్యదర్శి ఆరిఫ్



**ఆళ్ళపల్లి.మే4.ప్రజాజ్యోతి :** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలలోని ఆళ్లపల్లి సై టీం క్రీడాకారులకు క్రికెట్ కిట్టు, దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వీరాభిమాని సయ్యద్ ఆరిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం క్రీడల మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ యువత సత్ ప్రవర్తనతో, సన్మార్గంలోనూ, నడవాలని, క్రీడలతో పాటు, విద్యారంగంలోనూ, ఉన్నత శిఖరాలు అధిరోహించడంలోనూ, భారతదేశ సమాజానికి మంచి పౌరులుగా, స్వగ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను, సంపాదించి, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో మండల క్రికెట్ క్రీడాకారులకు సొంత ఖర్చులతో క్రికెట్ కిట్టు, దుస్తులను క్రీడాకారులకు పంపిణీ చేయడంతో క్రికెట్ క్రీడాకారుడుగా, పినపాక నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శిగా, నాయకులుగా, స్వగ్రామానికి చెందిన వాడిగా ఎంతో సంతృప్తిగా ఉందని, పంపిణీ పట్ల గర్వపడుతున్నానని ఈ సందర్భంగా ఆరిప్ తెలిపారు ఈ కార్యక్రమం క్రీడాకారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన పెద్దమ్మ తల్లి జాతర



**అన్నపురెడ్డిపల్లి, మే 4,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ కంచు పెద్దమ్మ తల్లి జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగినది. జాతరలో భాగంగా ఆదివారం ఉదయం నిప్పుల గుండం కార్యక్రమం లో భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో భక్తులు చిన్న ,పెద్ద అత్యధికంగా మహిళలు పాల్గొన్నారు. ఉదయం నుంచి అమ్మవారికి విశేషంగా పూజ లను నిర్వహిస్తూ వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేశారు. ఎన్నడూ లేనంతగా భారీ ఎత్తున భక్తులు రావడంతో పెద్దమ్మ తల్లి ఆలయం కళకళలాడింది. అమ్మవారికి భక్తులు వారి మొక్కులను చెల్లించుకోవటానికి పెద్ద ఎత్తున రావడం జరిగింది. ఆలయ కమిటీ తరఫున జాతరకు వచ్చిన భక్తులు కు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో భారీ సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, విశేషంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అన్నదానాన్ని భక్తుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేశామని పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతరకు మరియు అన్నదానానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు వచ్చిన భక్తులకి ఎలాంటి అసౌకర్యము కలగకుండా అన్ని ఏర్పాట్లు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

## కొమ్మనాపల్లికి ఘన సన్మానం



**భద్రాచలం టౌన్, మే 4 ( ప్రజాజ్యోతి:** భద్రాచలం బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో భద్రాచలం సాయిబాబా ఆలయానికి నూతన చైర్మన్ గా కొమ్మనాపల్లి ఆదినారాయణ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంలో ఆయనకు బీసీ ఐక్యవేదిక చైర్మన్ బొలిశెట్టి రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఉభయ జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సాయిబాబా ఆలయాన్ని 1950లో కొమ్మనపల్లి ఆదినారాయణ తాత ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణాలు శంకుస్థాపన చేసిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా దినదినాభివృద్ధి చెందుతూ ప్రముఖ ఆలయంగా అభివృద్ధి చెందిందని,. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమాలు, సేవ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఆలయ కమిటీ నిర్వాహకులు తమదైన శైలిలో భక్తులకు సేవలందిస్తున్నారు అని.అదే కోవలో ప్రస్తుత చైర్మన్ కొమ్మనపల్లి ఆదినారాయణ వారి ఆధ్వర్యంలో ఇంకా అభివృద్ధి చేయాలని బీసీ ఐక్య వేదిక నాయకులు ఆకాంక్షించారు.

# మామిడిపండు చూడు... మేడిపండు చందం!



**ఇల్లందు, మే 4, ప్రజాజ్యోతి:** మామిడి పండ్లు మధుర ఫలాలు... వాటిని తినేందుకు చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ అమితంగా ఇష్టపడతారు. అయితే మార్కెట్ లో లభించే మామిడి పండ్ల మాటున విషం దాగుండనే విమర్శలు విని పిస్తున్నాయి. సాంప్రదాయ బద్ధంగా బట్టిలో కాకుండా కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్, ఇథనాల్ అనే రసాయనాలతో మగ్గిస్తున్నారు. ఫలితంగా వాటి సహజ రుచిని కోల్పోవడంతో పాటు అనారోగ్యాలకు కారణమవుతున్నారనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది. మామిడిపండ్లు అంటే ఇష్టం ఉండని వారెవరూ ఉండరు. ప్రకృతిలో లభించే పండ్లలో అత్యంత రుచితో పాటు అనేక పోషకాలున్న మధుర ఫలాలు మామిడి పండ్లు. వ్యాపారుల అత్యాశ వల్ల మామిడి పండ్లు తమ సహజ రుచులను కోల్పోవడంతో పాటు విషతుల్యంగా మారుతున్నాయి. ఒకప్పుడు మామిడిపండును తింటే ఉండే రుచి నేడు మార్కెట్ లో లభించే పండ్లలో కానరావడం లేదు. సహజ సిద్ధంగా కాకుండా రసాయనాలతో వాటిని మగ్గించడం వల్లే వాటి రుచిలో మార్పు రావడంతో పాటు విషంగా మారుతున్నాయనే ఆరోపణలున్నాయి. చిన్న చిన్న వ్యాపారుల నుండి మొదలుకొని హోల్ సేల్ అమ్మకం దారుల వరకు అందరూ మామిడి పండ్లను మగ్గించేందుకు ఇథనాల్ తో పాటు కాల్షియం కాలుష్యం కార్బైట్ అనే రసాయనాలను వాడుతుంటారని తెలుస్తుంది. ఇంత జరుగుతున్న కానీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు లేకపోలేదు.

### ఒకప్పటి తీయదనం ఎక్కడ

మామిడి పండ్ల తియ్యదనం మహా మధురం.ఒకప్పుడు బట్టిలో సహజ సిద్ధంగా మగ్గించిన మామిడి పండ్లు ఎంతో రుచిగా ఉండేవి. వాటి రంగు,రుచి మధురంగా ఉండేది. అయితే ప్రస్తుతం లభిస్తున్న పండ్లను సహజ సిద్ధంగా కాకుండా కాల్షియం కార్బైట్, ఇథనాల్ పౌడర్ల ద్వారా కృత్రిమంగా మగ్గిస్తున్నారు. ఫలితంగా అవి సహజ రుచిని కోల్పోయి చప్పగా ఉంటున్నాయని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. కృత్రిమ పద్ధతికి అలవాటు పడ్డ వ్యాపారులు త్వరితగతిన పండ్లను మగ్గించేందుకు చైనా నుండి దిగుమతి చేసుకున్న ఇథనాల్ పౌడర్ ను వాడుతున్నట్టు తెలుస్తుంది. కార్బైట్ తో 3 నుండి 4 రోజులు పట్టే సమయం ఇథనాల్ పౌడర్ తో 24 గంటల నుండి 48 గంటల్లో పచ్చని కాయలను పండ్లుగా మారుస్తున్నట్లు తెలుస్తుంది. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మామిడి పండ్ల వ్యాపారుల ఆగడాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# ముప్పు తప్పదా..?



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 04, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో జరిగిన సంఘటన లాంటి ప్రమాదకరమైన ముప్పు మరొకటి జిల్లా కేంద్రంలో జరిగే సంకేతాలు కనబడుతున్నాయి. అనుమతి లేని కట్టడాలు , వాటి పర్యవేక్షణ పై అధికారుల లోపం, నాణ్యత ప్రమాణాలు కరువవడంతో అక్కడ ఆరంతస్థుల మేడ కూలి ఇద్దరు మృత్యువాత పడ్డారు. అదే తరహాలో మరో ప్రమాదం చుంచుపల్లి కేంద్రంగా జరిగే సూచనలు ఉన్నాయి. భూ పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడ మరో 5 అంతస్థుల బిల్డింగ్ పేక మెడల్లా కూలేల ఉంది. కొన్ని ప్రమాదపు సూచనలు ముందే సవాల్ విసురుతున్నా.. వాటిని ఆ స్థాయిలో ఎదురుకోవడంలో జిల్లా అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రమాదాలు పూర్తి స్థాయిలో జరిగి అమాయకులు కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు.

### జిల్లాలో భిన్న పరిస్థితులు..

భిన్న పరిస్థితుల నేపథ్యంలో భద్రాద్రి జిల్లా అభివృద్ధిలో కొంత వెనకడుగు వేస్తోంది. పుష్కలమైన వనరులతో అనేక పరిశ్రమలు ఏర్పడుతున్న అదే స్థాయిలో పట్టణీకరణ అభివృద్ధి మాత్రం జరగడం లేదు. ఎక్కువగా గిరిజనలున్న ప్రాంతం కావడంతో ఆ చట్టాలు అభివృద్ధికి కొంత బ్రేకులు వేస్తున్నాయి. దీంతో కొన్ని కట్టడాల విషయంలో అధికారులు ద్వంద వైఖరిని పాటించాల్సి వస్తుంది. దీనికి తోడు ఆయా వ్యక్తుల వ్యక్తిగత, రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో మరికొంత నిర్లక్ష్యపు వెసులు బాటును కల్పించాల్సి వస్తుంది. దీంతో అనుమతులు లేని అక్రమ నిర్మణాలకు మరింతగా ఊత మిస్తున్నారు. ఇదే అధనుగా భావవించే కొందరు ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఎక్కడ పడితే అక్కడ నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నారు. ఇలాంటి నిర్మాణాలు జిల్లాలో కోకోల్లలుగా ఉన్న వాటిపై అధికారులు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు లోపిస్తూనే ఉంటుంది.

### నిర్మాణ దశలోనే ఊట..

అధికారులు, సామాజిక నేతలు కొందరు ఎంత హెచ్చరిస్తున్న ఒంటెద్దు పోకడలతో నాణ్యత ప్రమాణాలు లేని కట్టడం చేపట్టి ఒక్కసారి కూలేలా చేసాడు.. భద్రాచలంలో ఓ ప్రబుద్ధుడు . ఇదే తరహాలో జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో మరో నిర్మాణం దర్శనమిస్తుంది. అక్కడే ఉన్న కుంట చెరువు కట్టను ఆనుకుని ఓ భారీ నిర్మాణం గత కొన్నేళ్లుగా జరుగుతుంది. అయితే ఈ స్థలం ఆ చెరువు కట్టని ఆనుకుని ఉండడం వల్ల ఇప్పుడు ఈ బిల్డింగ్ సెల్లార్ ( నేల భాగంలో) విపరీతమైన ఊట వస్తుంది. వాస్తవానికి చెరువు కుంట లాంటి సమీప ప్రాంతాలలో ఇలాంటి కట్టడాలకు అనుమతులు ఉండవు. ఈ పరిసర ప్రాంతాన్ని బఫర్ జోన్ గా గుర్తించి.. అక్కడ నిర్మాణాలకు కఠినమైన నిబంధనను అమలు చేస్తారు. అయితే ఇక్కడ ఈ ప్రాంతంలో మాత్రానికి వరుసగా అనేక నివాస, వ్యాపార సముదాయాలను నిర్మించి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ఓ కట్టడంలో ఊటతో విపరీతమైన నీరు చేరుతుంది. దీంతో ఈ నిర్మాణం పూర్తిగా ప్రమాద భరితంగా మారింది. సంబంధిత అధికారులు దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, పొంచి ఉన్న మరో ప్రమాదానికి ముందుగానే నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.



### పై స్థాయి అధికారుల దృష్టి కి తీసుకు వెళ్తా..

**శ్రీనివాస్ రెడ్డి (విద్యానగర్ కాలనీ ఈఓ)**

పంచాయతీ పరిధిలోని ఓ బిల్డింగ్ నిర్మాణం ప్రమాద భరితంగా ఉన్న విషయం మా దృష్టిలో ఉంది. సెల్లార్ లో ఊట వస్తున్నట్లు మేము గ్రహించాం. గతంలో ఓసారి ఆ బిల్డింగ్ ను మా బృందంతో పర్యవేక్షించాము. ఈ విషయాన్ని మా ఉన్నత స్థాయి అధికారుల దృష్టి కి తీసుకు వెళ్లి ప్రమాదం జరగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకునేందుకు చొరవ చూపుతాం.

### చర్యలు తీసుకోవాలి..

**వాసం రామ కృష్ణ (తుడుం దెబ్బ నాయకుడు)**

ఏజెన్సీ ప్రాంతాలలో అనుమతిలేని బహుళ అంతస్థుల నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్నాయి. చెరువు కట్టను ఆనుకుని కూడా యధేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్న దీనిపై చర్యలు తీసుకోవడంలో ఆయా సంబంధిత అధికారులు మీన మేశాలు లెక్కిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాద భరితంగా ఉన్న ఈ నిర్మాణంపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. తీసుకోని పక్షంలో ఆందోళన చేపడతాం.

# కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు

- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల







**కొత్తగూడెం ,మే4, ప్రజాజ్యోతి :** సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాదరావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవా దులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఏళ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాదరావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదల పక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెద్దాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.

## ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం సంతాపం


- నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
- లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్



**కొత్తగూడెం, మే 4, ప్రజాజ్యోతి :** ప్రముఖ న్యాయవాది సిపిఐ సీనియర్ నాయకులు ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతికి సిపిఎం జిల్లా కమిటీ ఆదివారం సంతాపం తెలియజేసింది. గురు ప్రసాద్ రావు భౌతిక కాయానికి పూలమాలవేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా పేదల పక్షాన పని చేశాడని ఆయన కొనియాడారు. సిపిఐ రాష్ట్ర నాయకునీగ పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. గిరి ప్రసాద్ రావు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి పేదలకు నష్టమని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నాయకులు రామ్ చరణ్, ఉప్పెర్ల ప్రశాంత్ ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


- మరుపురాని క్షణాలు - తిరిగిరాని జ్ఞాపకాలు
- 21 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రబృందం





**బూర్గంపహాడ్, మే 4, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గవర్నమెంట్ హై స్కూల్ నందు 2003-2004 లో పదవ తరగతి పూర్తి చేసుకుని 21 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకునేందుకుగాను ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులు గల పాములేరులో స్నేహితుల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2003-2004 సంవత్సరంలో పూర్తయినటువంటి విద్యార్థులు మరల చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకునేందుకు గాను 21 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచనతో కొందరు మిత్రులు ఆర్గనైజర్లుగా ఏర్పడి ఆనాటి చిన్ననాటి మిత్రులందరికీ ఏకం చేస్తూ సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. తద్వారా తమ స్నేహితులందరినీ ఏకం చేసారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యులను చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఒకే చోట అందరూ కలిసి ఆత్మీయ పలకరింపులతో చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ క్రమంలో వారితో చదువుకున్నటువంటి కొంత మంది మిత్రులు అకాల మరణం చెందారని తెలుసుకొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఇటువంటి ఆత్మీయ కలయిక ప్రతి ఏటా కొనసాగాలని తీర్మానించారు. పరిస్థితుల రిత్యా కష్టాల్లో ఉన్న స్నేహితులకు అండగా ఉండాలని, అట్టి ప్రణాళిక కొనసాగాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఆట పాటలతో నృత్యాలు చేస్తూ ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషంగా సెలబ్రేషన్ జరుపుకున్నారు. మరళా ప్రతి ఏటా కలుసుకుంటూ..సిల్వర్ జూబ్లీ కూడా ఘనంగా నిర్వహించే ప్రయత్నం చేయాలంటూ ఒకరితో ఒకరు సంభాషణ జరుపుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

## అంబ సత్రంలో ఎమ్మెల్యేకి ఘన సన్మానం



**భద్రాచలం టౌన్, మే 4 ,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం లోని అంబ సత్రం నందు సీతారామచంద్ర స్వామి సన్నిధానంలో శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించి ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలతో చెలగాటమాడే హాస్పటల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

- సిపిఐం యం ల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కె. కల్పన



**భద్రాచలం టౌన్, మే 4, ప్రజాజ్యోతి :** కాలం చెల్లిన మందులు, అర్హత లేని డాక్టర్లు వసతులు లేని హాస్పిటల్లో వైద్యం పేరుతో రోగుల ప్రాణాలు తీస్తున్న హాస్పిటల్ పై ప్రభుత్వం నిగా పెట్టాలని అట్టి ఓనర్లపై డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కె. కల్పన డిమాండ్ చేశారు. కఠిన చర్యలు తీసుకోని యెడల ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. సత్తుపల్లి పట్నంలో రెస్టారెంట్ సమీపంలో ఎస్ వి సి ప్రైవేటు ఆసుపత్రిలో చింతల పూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పాముర్తి జోత్స్నా అనే వివాహత మహిళ చేరగా ఆపరేషన్ అనంతరం మరణించిందని, దాంతో బంధువులు ఆందోళనతో విషయం బయట పడిందని, ఈ విషయంపై స్పందించిన సత్తుపల్లి డి హెచ్ఎంఓ డాక్టర్ సీతారాం సంబంధిత హాస్పిటల్ సందర్శించి పరిశీలించగా కాలం తీరిన మందులు వాడినట్లు, అర్హత లేని ఎంబిబిఎస్ డాక్టర్ సరికొండ హర్షిత్ ఆపరేషన్ చేయడం వల్లన, సరైన వసతులు సౌకర్యలు లేక ప్రమాదం జరిగింది అని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు భద్రాచలంతో సహా జిల్లాలో జరుగుతున్నందున ప్రభుత్వం నిఘ పెట్టి రోగుల ప్రాణాలను కాపాడాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. చనిపోయిన మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చేశారు.

## గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న తంబూరి దయాకర్ రెడ్డి



**టేకులపల్లి,మే 04,ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడెం గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అల్లుడు తుంబూరి దయాకర్ రెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ –ఉమా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, నాగ సీతరాములు, నియోజకవర్గ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం వెంగళరావు 103వ జయంతి వేడుకలు



**పాల్వంచ(రూరల్ ), మే 04,ప్రజా జ్యోతి :**పాల్వంచ జలగం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్దార్ జలగం వెంగళరావు 103 వ జయంతి వేడుకలను స్థానిక పూర్ణ టీ స్టాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి జలగం వెంగళరావు చేసిన కృషి ఎంతో గొప్పవని ,కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం అని అన్నారు. జిల్లాకు సింగరేణి, నవభారత్, స్పాంజ్ ఐరన్, ఐటిసి, హెవీ వాటర్ ప్లాంట్ వంటి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. ఎన్నో ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి ఊపిరిపోశారని,కిన్నెరసాని వంటి ప్రాజెక్టుల ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆ మహానుభావుని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి భవిష్యత్ తరాలను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీ ఉ ఫ్ జిల్లా అధ్యక్షులు మంజూర్, జమ్ముల సీతారాం రెడ్డి, కేశూలాల్ నాయక్, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, భాస్కర్ రావు, టైగర్ దుర్గాప్రసాద్, సమ్మిరెడ్డి జనార్ధన్ రెడ్డి, కొండపల్లి సీతారామయ్య, అప్పల నాయుడు, కేసరి రవీందర్, మురళీకృష్ణ, బిల్లా సుజిత్, సురేష్ నాయక్ , సుధాకర్, సమ్మయ్య, చంద్రశేఖర్ రెడ్డి, తాజుద్దీన్, గణేష్, మహేశ్వరం, శ్రీనివాస్, పెద్దిరాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ప్రారంభోత్సవం

**పాల్వంచ (రూరల్ ), మే 04,ప్రజా జ్యోతి:**పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ డి.శంకర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లతో పాటు ఆయన తండ్రి దేవరకట్ల శేషగిరి కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు డాక్టర్లతోపాటు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,పాల్వంచ మాజీ జడ్పిటిసి లు ఎర్రంశెట్టి ముత్తయ్య,బరపాటి వాసుదేవరావు,పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు,మేడిద సంతోష్ గౌడ్, పులి సత్యనారాయణ,ఉండేటి శాంతి వర్ధన్,ధర్మసోత్ ఉపేందర్,సకినాల రాము,రేగళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు మాత్రమే కేటాయించాలి

- తప్పుడు సర్వే చేపట్టిన అధికారులు
- ఆళ్లపల్లి పంచాయతీలో 5 ఇళ్లు కేటాయింపు
- కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లా..?
- ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరా..?
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య



**ఆళ్ళపల్లి, మే4, ప్రజాజ్యోతి :** అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల ఉన్నవారికి, కార్యకర్తలకి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించారని వాటిని తక్షణమే రద్దుచేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... అసలైన నిరుపేదలను వదిలిపెట్టి పార్టీకి అనుకూలమైన వారికి ఇందిరమ్మ ఇండ్ల జాబితా పేర్లు చేర్చడం ఇందిరమ్మ కమిటీ కుటుంబ సభ్యులు నాయకులు, బంధువుల పేర్లు మొదటి లీస్టులో పేర్లు జాబితాలో రావడం ఏంటని నిరుపేదలకు అసలైన అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకుల పద్ధతి మార్చుకోవాలని, ఇందిరమ్మ అర్హుల జాబితాలో కమిటీ పేర్లతో ఉన్న సభ్యులు ఆ కమిటీ లో ఉన్న అనర్హులు ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆళ్లపల్లి పంచాయతీలో 5 ఇండ్లు రావడం అనేది చాలా దౌర్భాగ్యమైన విషయమని వారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో సర్వే కరెక్ట్ గా నిర్వహించలేదని గ్రామ సభలోనే నిలదీశామని ఆయన ఆరోజు మళ్లీ రీ సర్వే చేస్తామని అధికారులు చెప్పిన, తప్పులను సరిదిద్ది పైకి పంపామని అధికారులు చెప్పారని, కానీ ఆళ్లపల్లి పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ఆళ్లపల్లి మేజర్ పంచాయతీకి కేవలం 5 ఇళ్ళే మాత్రమే కేటాయించారని, ఇది చాలా బాధాకరమని, సుమారు 300 పైకి అర్హుల జాబితాలో ఉండాల్సిన వారు కేవలం( L 1 ) లో 35 మందిని సూచించారని, దీనివల్ల చాలామంది అర్హులైన ప్రజలు నిజంగా ఇందిరమ్మ ఇండ్లు కోల్పోయారని దీనిని దృష్టిలో పెట్టుకొని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, ఇకనైనా ఇందిరమ్మ ఇండ్ల రి సర్వే చేయించి అర్హుల లిస్టును ప్రకటించి ఎల్ వన్ లిస్టులో పెట్టాలని అన్నారు. ఎవరైతే అధికారులు అసంపూర్తిగా సర్వే చేశారో పూర్తి క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కూడా ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కేటాయించాలని చాలా సందర్భాలలో చెప్పారని అది నిరూపించుకోవాలని ఆయన సూచించారు. పొత్తులో భాగంగా ఎలక్షన్ హామీలలో మనం ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని అధికారులు తప్పు చేసిన అది ప్రభుత్వం వైఫల్యం చెందుతుందన్నారు. అధికారులు ఎక్కడ తప్పు చేశారు. శాసనసభ్యులు గుర్తించి ఆళ్ళపల్లి మండలానికి రావలసిన ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని అన్నారు. కేటాయించిన ఇళ్లల్లో అత్యంత నిరుపేదలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొమరం హనుమంతు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే రహీం, మండల నాయకులు రమేష్, వెంకన్న, తాళ్లపల్లి శ్రీను, బత్తిని శ్రీను, ఎస్.కె కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగానే ఇందిరమ్మ ఇల్లు



**టేకులపల్లి, మే04, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని తడికలపూడి గ్రామానికి సంబంధించి ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగాయని పలు కథనాలు ప్రచురించారు. ఈ కథనాలు అవాస్తమవని టేకులపల్లిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తడికలపూడి గ్రామపంచాయతీ సంబంధించి 565 మంది దరఖాస్తులు చేసుకొనగా మండల ప్రభుత్వం అధికారులు 276 మందిని అర్హులుగా గుర్తించారు. అర్హులుగా గుర్తించిన వారిలో 30 మందిని ఇందిరమ్మ కమిటీ వారు లబ్ధిదారులుగా గుర్తించారు అని అధికారులు తెలిపారు. పాత తడికలపూడి గ్రామంలో 14 మందిని ,కోక్య తండాలో 13 మందిని, లక్ష్మీపురంలో ముగ్గురిని లబ్ధిదారులుగా గుర్తించామని వారిని వారు తెలిపారు. మిగతా లబ్ధిదారులకు, మరలా దరఖాస్తు చేసుకున్న వారికి దశలవారీగా గుర్తించి ఎన్నుకోబడతారని అధికారులు చెప్పటంతో ఈ విషయంను కమిటీ సభ్యులు గ్రామస్తులకు చెప్పడం జరిగింది.

**తప్పుడు ఆరోపణలు చేస్తున్న గ్రామ కార్యదర్శి గోపాలకృష్ణ ...** ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ 12 మంది అనర్హులు అని పత్రికలకు తెలపడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యదర్శి పై గతంలో పోడు పట్టాల విషయంలో అవినీతి ఆరోపణలు ఉండడంతో బదిలీ కావడం జరిగింది అని వారు తెలిపారు. మరల మా గ్రామానికి గ్రామపంచాయతీ కార్యదర్శిగా డిప్యూటేషన్ పై రావడంపై సర్వత్ర విమర్శలు రావడంతో రైతులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. గోపాలకృష్ణ కార్యదర్శి నాటినుండి నేటి వరకు గ్రామపంచాయతీలో వచ్చి పనులు చూసిన రోజులేదని వారు ఆరోపించారు. ఈ కార్యదర్శి కావాలని కమిటీ వారిపై కక్ష కట్టి గోపాలకృష్ణ, కొంతమంది ఇతర వ్యక్తులతో కలిసి ఈ విధంగా చేస్తున్నాడని వారు ఆరోపించారు. మా గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా వసంతరావు అన్ని పనులు చూసుకుంటున్నాడని అలాంటప్పుడు మరొక కార్యదర్శి అయినా గోపాలకృష్ణ గ్రామపంచాయతీ సంబంధించి ఈ విషయాన్ని తెలియపరుస్తాడని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. పై స్థాయి అధికారి ఎంపిఓ గణేష్ గాంధీ అండదండలతో గోపాలకృష్ణ ఈ విధంగా ప్రవర్తిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ఇలా కక్షపూరితంగా నామీద విధులలో పాల్గొనడం ఏమిటని వారు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.నేటి వరకు కమిటీ సభ్యులు ఎవరి వద్ద వసూలకు పాల్పడలేదని నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఎటువంటి శిక్ష కైనా సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడికలపూడి ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాసం బుచ్చి రాములు ,భానోత్ శంకర్, ఉకే సత్యమయ్య, ఉకే శిల్పా ,అజ్మేర జ్యోతి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ మండల పర్యటన





**అన్నపురెడ్డిపల్లి,మే 4,ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ వాసవి విగ్నేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అన్నపరెడ్డి పల్లి మండల అధ్యక్షులు దోసపాటి శంకర్ రావు ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ పాల్గొన్నారు. దారా రమేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా. జిల్లా కార్యాలయ భవనానికి స్థల సేకరణ చేయటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు వెనుకబడిన వారికి 10 ఉచితంగా అందజేయడం జరిగింది,వీరికి గ్రూప్ ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం జరుగుతుంది..కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తానని చెప్పారు.మెడికల్ క్యాంపు కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా యువజన సంఘం సెక్రటరీ తల్లాడ సాయి కుమా ర్,జిల్లా ఉపాధ్యక్షులు కండే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దారా ధీరజ్ ,పసు మర్తి అనంతం, పసుమర్తి శ్రీనివాసరావు,,అన్నపురెడ్డిపల్లి ఆర్యవైశ్య పెద్దలు వనమా గాంధీ ,వేముల నగేష్ ,కేశెట్టి ముక్తేశ్వర రావు ,,గొళ్ళ పుల్లారావు , దారా ప్రదీప్, జంగాల శ్రీను, వనమా శ్రీను,మహాసభ సంఘ సభ్యులు పాల్గొన్నారు.